సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 5 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 20




## శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష గులాబి పూలతో పుష్పార్చన



4 లో

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి

నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారు

వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన



పరకాల/ పరకాల రూరల్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ, యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదతో మిగతా 2లో..

## అకాల వర్షం తెచ్చిన కష్టాలు




### కన్నీరు మున్నిరవుతున్న మామిడి రైతులు

### మిరప, వరి పంటలకు తప్పని నష్టం

గోవిందరావుపేట, ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్ సూర్య) : గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు కోలుకోలేని నష్టాన్ని, కష్టాన్ని మిగిల్చాయి. మామిడి రైతు కంట కన్నీరు కార్పించింది. చేతికొచ్చిన పంట చేజారి పోవడంతో మండలంలోని వందలాదిమంది రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మామిడి తోటలను లీజుకు తీసుకొని మిగతా 2లో..

## మార్కెట్లో తడిసి ముద్దయిన మక్కలు



నెక్కొండ ఏప్రిల్ 4: నెక్కొండ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంతో అన్నదాతలు గొల్లుమన్నారు. తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్కు తీసుకువచ్చిన అన్నదాతలు అకాల వర్షంతో మిగతా 2లో..



## వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైద్యులు దేవుళ్ళతో సమానం

వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి

మంత్రి ధనసరి సీతక్క

8 లో

## గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్లి నేరస్తులను అరెస్టు చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




7 లో

## ఎస్బిఐ బ్యాంకుకు తాళం వేసి బంగారం బాధితుల ఆందోళన



7లో..

# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది




మొదటి పేజీ తరువాయి..

కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని తెలిపారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు.

**పెట్టుబడులు, పరిశ్రమల రాకతో**

**లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు**

**వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు**

**కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే**

**రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం నిర్వహించిందని త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసమే జాబ్ మేళాను ఏర్పాటు చేశాం: రేవూరి పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకుల కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో



ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.

## భూపాల పల్లి లో ఈనెల 26వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాం: గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.





## అకాల వర్షం తెచ్చిన కష్టాలు

మొదటి పేజీ తరువాయి..




వ్యాపారం చేద్దామనుకున్న కొంతమంది చిరు వ్యాపారులకు కోలుకోలేని నష్టాన్ని అకాల వర్షం మిగిల్చింది. మామిడికాయలు నేలరాలి పోగా చెట్టుపై ఉన్న కాయల సైతం వడగళ్ల వాళ్ళతో దెబ్బతినిపోవడం బాధాకరం. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధ కృషి చేయాలని, నష్టపోయిన రైతులు కోరుతున్నారు. కాగా కొంతమంది వరి రైతులకు మాత్రం అకాల వర్షాల వల్ల నీటి ఎద్దడి కష్టాలు తీరని తెలిపారు.

# మార్కెట్లో తడిసి ముద్దయిన మక్కలు

మొదటి పేజీ తరువాయి..

ఆగమాగం అయ్యారు. మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి. ఆరుబయట ఆరబోసిన మొక్కలు కొట్టుకుపోగా రైతులు వర్షం పడిపోయిన తర్వాత ఒక్కచోటకు చేర్చేందుకు శ్రమించారు. వ్యవసాయ మార్కెట్లో షెడ్డులలో ఆరిపోసేందుకు స్థలం లేకపోవడంతో ఆరుబయట సిసి గ్రౌండ్ పైన ఆరబోశారు. దీంతో ఒక్కసారిగా





ముంచుకొచ్చిన వర్షం మక్కలు తడిసి ముద్ద అయ్యేలా చేసింది. అకాల వర్షంతో తమకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారుల పైన చేల దగ్గర ఆరబోసిన మొక్కలు తడిసిపోయాయి. అకాల వర్షం తమకు చేటు తెచ్చినట్లేనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

# కళ్యాణ మహోత్సవానికి అంతా సిద్ధం

## సుందరంగా ముస్తాబైన ఏటూరునాగారం రామాలయం

ఏటూరు నాగారం .ఏప్రిల్.4. మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏటూరునాగరం రామాలయం ముస్తాబయింది. ఆదివారం జరగబోయే కల్యాణానికి ఆలయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అంతా సిద్ధం చేశారు. కళ్యాణ మండపం చెట్టు చలువ పందిల్లు వేసి భక్తులు కూర్చొని కళ్యాణాన్ని తిలకించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీటి వసతి తో పాటు సీతారాములను దర్శించుకోవడానికి క్యూ లైన్ ల ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మతో పాటు మరో నలుగురు వేద పండితుల ఆధ్వర్యంలో నేటి నుండి కళ్యాణ పనులను మొదలుపెట్టనున్నారు. ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనుంది. కళ్యాణా అనంతరం భక్తులకు అన్నదానం ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం బలిహరణ దొంగల దోపు మంగళవారం పుష్పయాగం బుధవారం వసంతోత్సవంతో కళ్యాణ మహోత్సవ ఘట్టం ముగియనుంది. గతంలో కంటే ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు



నిరంతరం కృషి చేస్తూ ఉన్నారు.





## మాజీ ఎమ్మెల్సీ కొండా ఆర్థిక సహాయం



గీసుగొండ ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన బొమ్మగాని రాజు ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావ్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.15వేలు పంపగా గ్రామానికి చెందిన కొండా వెంకన్న,బొమ్మగాని శ్రీనివాస్,మిల్కుల రాజు మృతుని కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో కుప్పల భాస్కర్,దులం అనిల్,కొండా శ్రీనివాస్, అమిరిశెట్టి రాజు,సంగ శ్రీనివాస్,కుప్పల నగేష్,మోకేడే కరుణాకర్, గుబాల రమేష్,బొల్లం రమేష్,కంచి కిరణ్,కొమ్ముల యాకూబ్,కంచి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బాల కిషోర్ రెడ్డి ఆర్థికసాయం




గీసుకొండ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన బొమ్మ గాని రాజు, గీసుగొండ గ్రామానికి చెందిన వీరగోని కుమారస్వామి ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయారు. విషయం తెల్సుకున్న ప్రజా సేవకులు,కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున రూ.10 వేలు బాధిత కుటుంబ సభ్యులకు పంపగా మండల నాయకులు అల్లం మర్రెడ్డి,జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,రడం భరత్ బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందచేశారు.కార్యక్రమంలో దౌడు బాబు, దౌడు సునీల్,కొండా వెంకన్న,బొమ్మగాని శ్రీను,కురిమిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం మహోత్సవానికి సర్వం సిద్ధం



నెల్లికుదురు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): లోక కళ్యాణమైన సీతా రాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వ హించడానికి మండలం లోని పల్లెలు గ్రామాలు సర్వం సిద్ధం అయ్యా యి. ఈ నెల ఆరవ తేదీన జరిగేఅత్యంత వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల నుఘనంగా నిర్వహించ నున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేలకూచి వెంకన్న శుక్ర వారం తెలిపారు.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం 10 నుండి శుభలగ్నంలో అత్యంత వైభవంగా జన రంజకంగా నిర్వహించ టానికిఅన్ని రకాల సన్నహాలు చేసినట్లు తెలిపారు.స్వామివారి కల్యాణానికి గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలందరూ ఆహ్వానితులేనని,భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కావాలనిఅన్నారు.



## వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి

**బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



నర్సంపేట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు వచ్చిన వార్త కథనాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి తొలగించాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు.కొత్తగా ఆశలను రిక్రూట్ చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలని సర్కిలర్ ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఈ అధికారి చేతివాటం తీసుకొని వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు. ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం ఉన్న మతలబు ఏమిటో.! దీనికి శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని అధికారులు సమాధానం చెప్పాలి. దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఏమైనా ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఉన్న ఈ అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన అనేక ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదానికి గురైన వ్యక్తిని

# పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వనం మోహన్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం తొర్రురు పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి బాధితుని కుటుంబ సభ్యులను ఓదార్చి, త్వరితగతిన కోలుకోవాలనే ఆకాంక్షించారు. గాయపడిన యువకుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, వైద్య చికిత్స పట్ల నిర్లక్ష్యం చూపకూడదని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. తనవంతుగా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,పెదగాని సోమయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఉపాధ్యక్షులు, పెరుమాండ్ల చక్రపాణి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వర్తక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి**

**విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి**

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ (సూర్య): అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలనిజాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో



పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు.ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని,గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు,పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు.గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో (30) మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాల న్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాల న్నారు.నెల్లికుదురు మండ లంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మారిన ప్రభుత్వ పరంగా శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించా లన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలు అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





**శ్రీ భద్రకాళి అమ్మ వారికి లక్ష గులాబి పూలతో పుష్పార్చన**



హనుమకొండ , ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య, చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్స వాలు శుక్రవారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం పిమ్మ ట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష జపహోమార్చనాభిషేకములు నిర్వహిం చారు. అనంతరం అమ్మ వారికి లక్ష గులాబి పూలతో పుష్పార్చన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. అమ్మ వారికి ఇష్టమైన రోజు శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బెంగుళూరు నుండి ప్రత్యేకంగా గులాబి పూలను తెప్పించి అమ్మ వారికి లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు .ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు కుడా చైర్మన్ ఇనగాల వెంక ట్రాంరెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కి ఆలయ ఈఓ శేషు భారతి , ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు లు ఘన స్వాగతం పలికారు.

# ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరాలి

**వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**పూర్తిస్థాయి పని దినాలు కల్పించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 04 మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకం పూర్తిస్థాయి లక్ష్యం నెరవేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు కూలీలను సమాయత్తం చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలి పారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయా లని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేయించాలని సూచించారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేసేందుకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకి లాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి

**పార్క్ లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వండి**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



పరకాల , ఏప్రిల్ 0 4, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు,సిపి సన్ ప్రీత్ సింగ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి లతో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కోని ఇండస్ట్రీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు గాను స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా స్థానికులకు నైపుణ్యం కల్పించి నియమించు కోవాలని తెలిపారు. యంగ్ వన్, గణేష ఈకో టెక్స్టైల్స్ కంపెనీల ద్వారా నిర్వహణ గురించి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిఐఐసి) డైరెక్టర్ ధరణికాంత్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ అండ్ ఆర్ లేఔట్ లో పట్టాలిచ్చిన 863 రైతులకు వారి అభ్యర్థన మేరకు 50 గజాల నుండి 75 గజాలకు అందించుటకు టిజిఐఐసి ద్వారా అదనంగా రెండు ఎకరాల భూమి కేటాయించినందున వెంటనే తిరిగి లే అవుట్ ప్లాట్లు చేసి రాజీవ్ గాంధీ టౌన్ షిప్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో చేపడుతున్న అభివృద్ధి పై మాట్లాడుతూ అంతర్గతంగా బీటీ రోడ్లు పూర్తయ్యాయని, స్ట్రామ్ వాటర్ డ్రైన్, విద్యుత్ సప్లై పనుల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు సంవర్ధక శాఖ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపగా దీనికి అదనంగా కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్ జిడిపి పథకం క్రింద 10.10 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కనీస మౌళిక వసతులైన రోడ్లు, డ్రైన్స్, మంచినీటి సరఫరా, సంప్, పరిపాలన భవనం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని జులై 2025 నాటికి పూర్తవుతాయని తెలిపారు. వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నివారణ నిమిత్తం నాలా అభివృద్ధి పనుల పై సమీక్షిస్తూ లుజ్ సైల్ ఉన్నందున సాంకేతికపరంగా రీ డిజైన్ చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రీనరీపై సమీక్షిస్తూ రోడ్లకు ఇరువైపులా సెంట్రల్ మీడియంలో గుర్తించిన కొన్ని ప్రధాన ప్రాంతాల్లో అటవీ , ఉద్యాన శాఖల సంయుక్తంగా మొక్కలు నాటి పచ్చదనం పెంచనున్నట్లు కలెక్టర్ తెలుపగా దీనికి ఆయా పనులు వర్షాకాలం ప్రారంభం వరకు పూర్తి అవ్వాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సంగెం, గీసుకొండ మండలాల్లో గుడుంబాకు బానిసైన వారిని చైతన్యం కల్పించాలని శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి కోరగా, గుడుంబా పై ముక్కు పాదం మోపాలని అందుకుగాను ఎక్సైజ్ పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనికి తోడుగా రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు.పరకాల నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోనీ మహిళకు గీసుగొండ , సంగెం మండలాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 51 బ్యాచెస్ లను ఏర్పాటు చేసి 17 17 మహిళలకు శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది మహిళలకు మంత్రి చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా పంపిణీని వేగవంతం చేయాలి


**నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తిచేయాలి**

**పేదలతో కలిసి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు భోజనం చేయాలి**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

జనగామ అర్బన్, ఏప్రిల్ 0 4, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ. 40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70






నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు.జిల్లా స్థాయిలో కుడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు.నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం 335రేషన్ దుకాణాలు ఉన్నాయని, మొత్తం 1,61,264 ఆహార భద్రత కార్డులు ఉండగా, 4,95,294 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 3,151 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరామ్, తదితరులు పాల్గొన్నారు.



## పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి

పరకాల ,ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయని, స్టేషన్ పరిధిలో ఎన్ని సెక్టార్లు ఉన్నాయి, సెక్టార్ వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసు కోవడంతో పాటు స్టేషన్ వారిగా బ్లూకోలట్స్ సిబ్బంది పని తీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతరం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గోన్నారు.




# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

### మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పరకాల, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలనే ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు




తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డెయిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామ న్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని



అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు.పరకాల నియోజకవర్గ పరిధిలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రెండు సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామని, ఇంకొకటి పరకాలలో ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. వివిధ కార్యక్రమాలు విజయవంతంగా



అమలు చేయడంలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ కంపెనీల వారితో సమావేశమై మహిళలకు ఉపాధి విషయమై మాట్లాడారని పేర్కొన్నారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం కలిగిన మహిళలకు ఉపాధి కల్పించేం దుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. దాదాపు పదివేలు కంటే ఎక్కువ మందికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

### అనుముల శ్రీనివాస్ సిఐ ఏటూరు నాగారం

### శంకరాజు పల్లి గ్రామంలో డాగ్ స్కాడ్ తొ ఇంటింటి తనిఖీలు

### మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### ఏటూరు నాగారం పోలీస్

ఏటూరు నాగారం. ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ సూర్య : గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ గారూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ గారూ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శంకరాజు పల్లి గ్రామంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ పొందిన స్విఫర్ డాగ్ స్కాడ్ తొ స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇంటింటి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు.డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీఆరోగ్య నష్టం మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.సామాజిక నష్టం డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది ఆర్థిక నష్టా డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు





చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. చట్టపరమైన నష్టం డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఆత్మహత్య వాంఛ ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామ నవమి ఉత్సవాలు ప్రారంభం

### ముత్తైదులతోపసుపు కొట్టు కార్యక్రమం

### శనివారం కల్యాణ తలంబ్రాల సమీకరణ

తొర్రూర్ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య): డివిజన్ కేంద్రం లో ఓంకార నిలయ ప్రాంగణంలో ఉన్న సీతా రామ మందిరం వద్ద ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పురోహితులు కే రమేష్ శర్మ, ఆర్. శివ లు విశ్వక్సెన పూజ, కళష స్థాపన చేయగ, మహిళలు పసుపు కొట్టె కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు గత ఎన్నో ఏళ్లుగా పట్టణం లోని వ్యాపార వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నామని, తాము భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ వ్యాపార వర్గాల వారి సహకారం తో ఈ వేడుకలు చేపడుతున్నామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం పూజ,తో పాటుసౌందర్య లహరి మహిళా భక్త బృందం చే విష్ణు సహస్ర నామ, సౌందర్య లహరి పారాయణం చేసారు. నేడు ఉదయం కల్యాణ తలంబ్రాలు కలుపుట, సాయంత్రం వికాస తరంగిణి వారిచే విష్ణు సహస్ర నామ పారాయణ సుందర సత్సంగం వారిచే భజన జరుగుతుందని చెప్పారు. ఆదివారం ఉదయం 9 గం లకు శివాలయం వద్ద ఎదుర్కోలు, 11 గం లకు పాటిమీద సీతారామ కల్యాణం, ప్రసాద వితరణ సాయంత్రం పూర్ణాహుతి రాత్రి స్వామి వారి ఉత్సవ మూర్తుల శోభయాత్ర జరుగుతుందని భక్తులు, అన్ని వర్గాల ప్రజలు



ప్రతి వ్యాపారస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ సీతా రాముల కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమం లో ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మచ్చ సురేష్, తల్లాడ హీరాధర్, చిదురాల శ్రీనివాస్ చలువాది సత్యనారాయణ పెరుమాళ్ళ చక్రపాణి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.. అదేవిదంగా పట్టణం లోని మురళీ కృష్ణ మందిరం లో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం, టీచర్స్ కాలనీ, దుబ్బ తండా వద్ద ఆంజనేయ స్వామి ఆలయం లలో కూడా కల్యాణ వేడుకలు నిర్వహిస్తున్నారు.







# ఈవీఎం గోదాం పరిశీలన

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరును పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్యాంకుకు తాళం వేసి

# బంగారం బాధితుల ఆందోళన




రాయపర్తి ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో గత సంవత్సరం నవంబర్ 19వ తేదీన బ్యాంకు చోరీ జరిగింది సుమారు 650 మంది బాధితులు బ్యాంకులో బంగారాన్ని తాకట్టు పెట్టారు అయితే ఇట్టి బంగారాన్ని దుండగులు అపహరించగా చోరీ జరిగి ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బ్యాంకు అధికారులు ఖాతాదారులకు సంబంధించిన బంగారాన్ని తిరిగి ఇవ్వలేదని రేపు మాపు అంటూ బ్యాంక్ చుట్టూ అధికారులు తిప్పించుకుంటున్నారని బ్యాంకు ముందు శుక్రవారం బంగారం బాధితులు ఆందోళన చేశారు. ఇప్పటివరకు చాలా వాయిదాలు పెట్టారని ఇంకా బ్యాంకు వారిని నమ్మే పరిస్థితి లేదని బ్యాంక్ అధికారులందరిని బయటకు పంపేసి బ్యాంకుకు బాధితులు తాళం వేసి ఆందోళనకు దిగారు. మాకు మా బంగారాన్ని ఇప్పించండి మహాప్రభు అంటూ బ్యాంకు ముందు నిరసన తెలిపారు మాకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని బాధితులు బ్యాంకు ముందు ధర్నా నిర్వహిస్తున్నారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం



పాలకుర్తి ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరిం చుకొని ''ఆరుద్రోత్సవం' కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. శుక్రవారం రాత్రి 9 గంటల వరకు వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు కుంభహారతి నక్షత్ర హారతి నాగ హారతి ఈ విధంగా విశేష హారతులతో గర్భాలయ దీపోత్సవంలో నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు డివిఆర్ శర్మ,దేవగిరి అనిల్ కుమార్,మత్తగాజం నాగరాజు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్లి

# నేరస్తులను అరెస్టు చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య: గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్ష జరపడంతో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ





ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్కు పిలిపించడమే కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతంగా కలుసుకోవడం లేదా పరిసరాల్లో ఉండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని తెలిపారు. ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ లో తప్పని సరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్ కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి



### మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వైద్యులు దేవులతో సమానం

### వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి

### మంత్రి ధనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్): పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యం పై పిహెచ్ సి ల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని, ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని, నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రేమ్ సింగ్, గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, ఛాతి వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చర్మ వైద్య నిపుణులు, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా

### నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి

### సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్







ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్): రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు.

### జిల్లాలో 1702.096 మెట్రిక్ టన్నుల పంపిణీ

జిల్లాలో మొత్తం 222 రేషన్ దుకాణాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మొత్తం 91563 రేషన్ కార్డులు ఉండగా, 257841 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం 1702.096 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. బియ్యం పంపిణీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

గణపురం రూరల్ ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిక్క రాణి సంపత్ ల కుమార్తె తపస్వి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, గుర్రం సదానందం గౌడ్, కోయిల కార్తీక్ తిక్క రాధాకృష్ణ, గంధం ఓదాకర్, తిక్క రాధాకృష్ణ పోశాల మహేష్ గౌడ్, ఆలూరి మొగిలి, తదితరులున్నారు.

## నాగుర్లను సన్మానించిన కుంకుమేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ గందె వెంకన్న



పరకాల, ఏప్రిల్ 04, : ది ఫర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లను శుక్రవారం కుంకు మేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ గంద వెంకటేశ్వర్లు ఘనంగా సన్మా నించారు. వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వేల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రమా ణ స్వీకారం చేసిన అనంతరం గందె వెంకటేశ్వర్లు నాగుర్లకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని సీతక్క హామీ



### అకాల వర్షంతో నష్టపోయిన పంటపొలాలను పరిశీలించిన మంత్రి సీతక్క

### నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం

### వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### వర్షం వలన నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక అందించాలని అధికారులకు ఆదేశం

గోవిందరావుపేట, ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్ సూర్య): అకాల వర్షంతో నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జరిగిన పంట నష్టానికి నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసింది ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం అకాల వర్షంతో పంటలు నష్టపోయిన గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని





వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి, నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## జ్యూట్ బ్యాగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఏప్రిల్ 7 నుండి19వరకు సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్



ఏటూరు నాగారం. ఏప్రిల్ 4మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్లో ఏటూరు నాగారం లో ఏప్రిల్ 7వ తేదీ నుండి 19వ తేదీ వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హసన్ పర్తి ఆధ్వర్యంలో ఉచిత జ్యూట్ బ్యాగ్ శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనో తెలిపారు. 35 మంది సభ్యులతో ఉన్న బ్యాచ్ సభ్యులు ఆరవ తేదీ వరకు తమ వెంట ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకొని స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని సభ్యులు ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి చెందిన వారై ఉండాలని శిక్షణ కాలములో ఉచిత మధ్యాహ్న భోజన వసతి కల్పించబడుతుందని చివరి రోజు వరంగల్ లో ఎగ్జామ్ ఉంటుందని ఈ సువర్ణమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాలకు 9441304661 కు సంప్రదించగలరని తెలియపరిచారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురు వ్యక్తులు జైలు పాలు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 4: మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన తురాయి బాలు, మ్యాక రాజు,కుంచం జంపన్న, చామళ్ళ రవీందర్,నక్క చంద్రశేఖర్,ఎకరా మూతల్లయ్య లకు 2 రోజుల జైలు శిక్ష, విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో గురువారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుం డగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను పరకాల సబ్ జైలుకు తరలించారు. అలాగే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపిన 15 మంది వ్యక్తులకు రూపాయలు 23,200/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి వెలువరించారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ




మల్హార్, ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ సూర్య : సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన టిజి సెట్ ప్రవేశ పరీక్షలో మండల కేంద్రమైన తాడిచర్ల లోని శ్రీ వాగ్దేవి విద్యాలయం నుండి నలుగురు విద్యార్థులు ప్రతిభను చాటారు. పొట్ల గౌతమ్, వేముల శివ కుమార్, ఇందారపు రుత్విక, ఇందారపు నిహాల్ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి టిజి సెట్ లో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొలిపాక రాజ్ కుమార్, బూడిది సదానందం లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాగ్దేవి విద్యాలయం నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

### అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,

### కోశాధికారిగా నరసింహారెడ్డి ఎన్నిక

### ది ఫర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక



వరంగల్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ శివనగర్ లోని ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యులు సదానందం, వెంకట్రావు లు అధ్యక్షులుగా నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,కోశాధికారిగా బొద్దిరెడ్డి నరసింహారెడ్డిని ప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసినటువంటి వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డీలర్స్ మరియు కార్యవర్గం సహాయ సహకారాలతోనే అన్ని పనులను పూర్తి చేశామని మునుముందు మీ యొక్క సహాయ సహకారాలు ఇలానే ఉండాలని అన్నారు.డీలర్స్ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగరాజు అసోసియేషన్ ఆర్థిక లావాదేవిలను వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల నుండి సుమారు 500 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : అయిత ప్రకాష్ రెడ్డి

కాటారం, ఏప్రిల్ 04, మేజర్ సూర్య న్యూస్: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.. మండలంలోని మేడిపల్లి ( బస్వాపూర్ ), అంకుశా పూర్, కొత్తపల్లి గ్రామ వీధుల్లో తిరుగు తూ.. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. .మహా త్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని అన్నారు. ఈ మూడు సూత్రాల మీద యావత్ దేశంలో కార్యక్రమం జరుగుతుందని వివరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, కొట్టే ప్రభాకర్, నవీన్ రావు, బొంపల్లి రాజేందర్, కర్క ఉమాశంకర్, గడబోయిన దేవేందర్ యాదవ్, చీమల రాజు, అంగజాల అశోక్, తెప్పల దేవేందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# గాలి దూమారా నికీ విరిగి పడిన భారీ వేప చెట్టు

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 4 సూర్య మేజర్ న్యూస్: ములుగుజిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోగాలి దూమారా నికీ భారీ వేప చెట్టు విరిగిపడడం జరిగింది రావి చెట్టు సెంటర్లో శుక్రవారం సాయంత్రం భారీ వేప చెట్టు గాలి దుమారా లతో వేపచెట్టు విరిగిపడింది. విరిగిపడే సమయంలో షాపుల్లో కొనుగోలు చేసుకుందుకు వచ్చిన కొనుగోలుదారులు, షాపు యజమానులు చుట్టుపక్కల వారు పరుగులు తీశారు. విషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను ముందు జాగ్రత్తగా నిలిపివేశారు. వెంకటా పురం విద్యుత్ శాఖ ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన జెసిబిలతో ఇరిగిపడిన చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు . భారీ వేప చెట్టు విరిగి పడిన సమయంలో చెట్టుకింద ఉన్న ప్రజలు పరుగులు తీయడం తో ప్రాణ నష్టం జరగకుండా బయటపడడం జరిగింది .



## అగ్ని ప్రమాదాలపై అవేర్నెస్ ప్రోగ్రాం



ఏటూరునాగారం . ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో నిశుక్రవారం రోజున విమార్ట్ లో స్థానిక ఫైర్ స్టేషన్ ఎస్ఎఫ్ఓ సత్తయ్య ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల పై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం వంటివి జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా పాటించాల్సిన జాగ్రత్తల గురించి విమార్ట్ యాజమాన్యానికి, సిబ్బందికి వివరించారు. ఈ అవేర్నెస్ కార్యక్రమం ప్రతి శుక్రవారం మండల కేంద్రంలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, జన సమూహాలు కలిగిన ప్రాంతాలలో నిర్వహిస్తామని లీడింగ్ ఫైర్ మాన్ సిహెచ్. రవికుమార్ తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ములుగు డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ 8712699164, ఏటూరునాగారం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 8712685775, ఏటూరు నాగారం ఫైర్ స్టేషన్ 8712685772 నెంబర్లకు ఫోన్ చేయాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సత్తయ్య సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సత్తయ్య, రవికుమార్ లతోపాటు సిబ్బంది శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ



నెక్కొండ ఏప్రిల్ 4:నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన కర్ర జ్యోతికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య



రాయపర్తి ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్ సూర్య) : ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలం లోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది మృతుని బంధువులు మరియు స్థానిక పోలీసుల వివరాలు ప్రకారం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద రాజు (32) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న దూలానికి తాడు తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు రాజు అమ్మ కొమురమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు

# విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలి



**సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని బోధించాలి**

**పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి**

**టీచింగ్,లర్నింగ్ మెటీరియల్ ను సమర్థవంతంగా ఉపయోగించాలి**

**రాష్ట్ర పరిశీలకులు - సయ్యద్ మతీన్**

**జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి - యు.సుజన్ తేజ**

**ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ శిబిరం**

వరంగల్ (గీసుగొండ)ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులు విధినిర్వహణ లో అలసత్వం ప్రదర్శించకుండా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు సాధించుటకు కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకులు సయ్యద్ మతీన్ అన్నారు. శుక్రవారం జిల్లాలో పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు, వివిధ సబ్జెక్ట్ ల స్కూల్ అసిస్టెంట్లు,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా. ధ్యాయులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం జి.ఎచ్.ఎస్ శంభునిపేటలో నిన్నటితో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఎస్.సి.ఈ.ఆర్.టి నుండి రాష్ట్ర పరిశీలకులుగా సయ్యద్ మతీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు అందరూ విధిని ర్వహణ లో అలసత్వం ప్రదర్శించకుండా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు సాధించుటకు కృషి చేయాలన్నారు.పాఠశాలల్లో ఉన్న ఐ.ఎఫ్.పి పానల్స్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొని బోధించి, విద్యార్థుల గుణాత్మకంగా అభివృద్ధి చేయాలన్నారు. టీచింగ్,లర్నింగ్ మెటీరియల్ ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలతో పాఠశాలను అన్ని విషయాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వరంగల్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి యు.సుజన్ తేజ మాట్లాడుతూ,రెండు రోజుల శిక్షణలో తెలుసుకున్న మెళకువలు పాఠశాలలో అమలు పరచి,విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ఉపాధ్యాయులు బాటలు వేయాలని, బోధనలో చోటుచేసుకున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, విద్యార్థులను రాబోయే కాలానికి అనుగుణంగా తయారు చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డా.కట్ల శ్రీనివాస్,ఎస్.రవీందర్, డా.శ్రీనివాస్, డా.శంకరయ్య, కృష్ణారెడ్డి, పరమేశ్వర్, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



మల్హర్, ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్ 1 కు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరైన రూ 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ సెంటర్ 1 కు శుక్రవారం అంగన్వాడీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి స్పెషల్ అధికారి, ఎంపీడీవో శ్యాం సుందర్ లతో కలిసి పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు లు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు జక్కుల వెంకటస్వామి, అంగన్వాడీ టీచర్ సౌజన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నాటు సారా తయారీపై విస్తృత దాడులు



నెక్కొండ ఏప్రిల్ 4:నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న విస్తృత దాడులలో భాగంగా శుక్రవారం నర్సంపేట ఎక్సైజ్ సిబ్బంది, ఎన్ఫోర్స్మెంట్ వరంగల్, టిటిఎఫ్ వరంగల్ సిబ్బంది నెక్కొండ పోలీసులతో కలిసి నెక్కొండ మండలం చెరువు ముందరి తండా, కున్సోతు తండా గ్రామాలలో దాడులు నిర్వహించారు .40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని 1500 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసారు .బానోతు బుల్లి, బోడ రవి, కున్సోతు శంకర్ లపై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రజిత ,టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి తదితరులు పాల్గొన్నారు .

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

### జగ్గయ్యపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జీఎస్సార్

### అనంతరం దమ్మన్నపేట లో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



కొత్తపల్లిగోరి/రేగొండ, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ (సూర్య) : రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామ ముఖ ద్వారం బస్టాండ్ సెంటర్ వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమ న్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల,గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను,సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు ఒకటని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు.

దమ్మన్నపేటలో శ్రీ పెద్దమ్మ తల్లి దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి పదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంఎల్ఏ వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, మండలాధ్యక్షుడు నర్సయ్య, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నెక్కొండ ఏప్రిల్ 4:నెక్కొండ మండలం లోని మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ మాలోతు ఈరమ్మ హరిలాల్ నాయక్ కూతురు స్వప్న దేవి-నరేష్ నాయక్ ల వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాటుగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, లావణ్య హరికృష్ణ, కారింగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకే జై బాపు జై బీమ్ జై సంవిదాన్

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య

మల్హర్, ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ సూర్య :రాజ్యాంగ పరిరక్షణకే జై బాపు జై బీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మల్హర్రావు మండల అధ్యక్షులు బడితెల రాజయ్య తెలిపారు. ఏఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని కొండంపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య? యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండ రాజమ్మ, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి సవేందర్, బూత్ అధ్యక్షులు రాజేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు సంతోష్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఇరుకు పోచయ్య,రాజయ్య, మల్లయ్య, చిన్నమల్లయ్య, తెప్పల రజిత, రొడ్డ శ్రీను, మల్లయ్య, బద్ది పోసక్క, శంకర్, రవి, శ్రీనివాస్, మహేందర్. ప్రేమ్ కుమార్, సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్





మహబూబాబాద్,ఏప్రిల్04, మేజర్ న్యూస్ (సూర్య):విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశం ను శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ,జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకి ఈనెల ఏడవ తేదీ నుండి కంటి పరీక్షలు చేయబడునని దీనిని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మురారి టీకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్,సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి,, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,,



పెద్దవంగర, ఏప్రిల్ 4, (సూర్య న్యూస్)బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలతో దోబూచులాడుతుందని రజతోత్సవ సభలో కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేస్తారని, ప్రతి ఒక్కరు ఈ సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న నాయకులు జాటోత్ హేమాని, ధరావత్ రాజేందర్, వేముల రఘు, పసులేటి వెంకట్రామయ్య, జాటోత్ వెంకన్న, ఎర్ర వెంకన్న, పులిగిల్ల పూర్ణచందర్, ఆరుట్ల వెంకట్ రెడ్డి నిమ్మల విజయ, రెడ్డబోయిన గంగాధర్, వీరన్న, శీను, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియాను వ్యాధి పై అవగాహన కల్పించాలి



### -జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,4 మేజర్ న్యూస్ (సూర్య):సికిల్ సెల్ అనీమియాను సమాజం నుండి పాలద్రోలుటకు క్షేత్ర స్థాయిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా వ్యాధి పైన ఇప్పటి వరకు 1,56,925 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించి అందులో 12 మందికి ఈ వ్యాధి నిర్ధారణ జరిగిందని ఈ వ్యాధికి సరిగా చికిత్స తీసుకొంటే వచ్చే తరానికి ఈ వ్యాధి రాకుండా కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీర మంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులిద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, డిప్యూటి మాస్ మీడియా కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పి డి యం లు, వైద్యాధికారులు,సూపర్వైజర్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి...



### పిల్లలను బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉంచండి.. ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ గ్రాడ్యుయేట్ డే కు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

కేసముద్రం, ఏప్రిల్ 4: తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉంచాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేట్ డే వేడుకలకు ఎమ్మెల్యే మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ లకు అలవాటు పడిన విద్యార్థులు భవిష్యత్తులో బెట్టింగులకు పాల్పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. కాగా నేషనల్ టాలెంట్ టెస్ట్ ఒలంపియాడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించి, పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారి వెంకన్న, మార్కెట్ డైరెక్టర్స్ మహమ్మద్ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, ప్రిన్సిపాల్ కోల రాందాస్,డి. సుధాకర్, కోమల్ల వెంకట్ రెడ్డి, రాజేష్ కుమార్, సుమన్, అర్చన, మౌనిక, నూర్జహాన్, శ్రావణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్







శాయంపేట,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల డివిజన్ పరిధిలోని శాయంపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ సిబ్బందిని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్శన లో పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్,ఎస్. ఐ పరమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రవీందర్ రావు, సంధ్యారాణి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శ్రీనివాస్ నాయక్



కేసముద్రం, ఏప్రిల్ 4: ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, సంధ్యారాణి దంపతుల పెళ్లిరోజు పురస్కరించు కొని శుక్రవారం సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మహబూబాబాద్ లోని వారి స్వగృహంలో కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. పెళ్లిరోజు అన్నది ఒక మహా కార్యం,వెలకట్టలేని ఐశ్వర్యం, కష్ట సుఖాలు ఒక భాగమైన నిజమైన జీవితం అన్నారు.వారసుల బుడిబుడి నడకలు, సిరి లొలికించే చిరునవ్వులు, సరదాలు ఇది కళ్ళారా చూసి..మనసారా స్పందించే భాగ్యం ఆయా దంపతులకు దక్కిందంటే ఇది ఆ భగవంతుడి అనుగ్రహం అని ఇది ఎమ్మెల్సీ పుణ్య దంపతులకు దక్కు తుందని అన్నారు.అలాగే వారి అన్యోన్యమైన దాంపత్య జీవితాన్ని చూసి ఆ భగవంతుడు ఆశీర్వదిస్తున్నాడని,వారి అనుచరులు ఆనంద పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ రవీందర్ రావు, సంధ్యారాణి దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపు కోవాలని,వారికి ఎల్లప్పుడు సర్వజనుల ఆశీర్వాదాలు ఉంటాయని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్సీ రవీందర్ రావు అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు



కాజీపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలో గల దక్షిణముఖ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగల్లపూడి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాలను ఉగాది నుండి శ్రీరామనవమి వరకు ప్రతిరోజు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 5 శనివారం రోజున ఉత్సవమూర్తి ఆంజనేయ స్వామి వారికి సింధూరంతో సింధూరభిషేకము జరుగును. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, వీలు కలగని వారు వారి గోత్రనామాలను దేవాలయంలో తెలియజేస్తే వారి గోత్రనామాలను చదవడం జరుగుతుంది. రాములవారి కళ్యాణం అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు, తలంబ్రాలు భక్తులకు ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాస శర్మ తెలిపారు.

## హసన్పర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు



హసన్పర్తి, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ (సూర్య).వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ హసన్పర్తి బిజెపి పార్టీ కార్యాలయాన్ని శు క్రవారం సందర్శించారు. వారికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వకంగా సన్మానించారు. కార్యకర్తలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ ప్రజాసేవలో నిరంతరం పూనరంకితమవుతూ పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, జక్కు రమేష్, బుడుసు నరసింహ, వనం రెడ్డి,ఆర్మీ శ్రీను, ఉప్పుల సురేందర్, శీలం బిక్షపతి, గంట సత్యం, మీసరకొండ సాంబయ్య, రవీందర్, కోయడ రాజు, కుంబర్కర్ సాయి, నంద రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక





హసన్పర్తి, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ (సూర్య).వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ హసన్పర్తి బిజెపి పార్టీ కార్యాలయాన్ని శు క్రవారం సందర్శించారు. వారికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వకంగా సన్మానించారు. కార్యకర్తలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉంటూ ప్రజాసేవలో నిరంతరం పూనరంకితమవుతూ పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, జక్కు రమేష్, బుడుసు నరసింహ, వనం రెడ్డి,ఆర్మీ శ్రీను, ఉప్పుల సురేందర్, శీలం బిక్షపతి, గంట సత్యం, మీసరకొండ సాంబయ్య, రవీందర్, కోయడ రాజు, కుంబర్కర్ సాయి, నంద రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు బానిస కావద్దు..

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు



కేసముద్రం, ఏప్రిల్ 4:కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ లెంకల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో "డ్రగ్స్ దుష్పరిణామాలు"పై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు మాట్లాడుతూ.."యువత దేశ భవిష్యత్ అని, వారు డ్రగ్స్‌కు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించాలని" సూచించారు.ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ఒత్తిడికీ లోను కావద్దని తెలిపారు. డ్రగ్స్ శారీరకంగా, మానసికంగా దెబ్బతీసి భవిష్యత్తును నాశనం చేస్తుందని యువత దీనికి దూరంగా ఉండాలని తెలిపారు.మానసిక స్థిరత్వం కోసం యోగా, స్పోర్ట్స్, సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనాలని వారికి సూచించారు.మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, దానిని డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలతో నాశనం చేసుకోకూడదని ప్రిన్సిపాల్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, సి.హెచ్. మైసయ్య, గడిచెల రాజు, అలువాల యాదగిరి, ఎం. డి మున్ని, ఉడుత రవి, సోమ ప్రవీణ్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్.



హసన్పర్తి, ఏప్రిల్04, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మాజీ మార్కెట్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు గారి కుమారుడు రంజిత్ కుమార్ కు ఇటీవలే కాలు ఫ్రాక్చర్ అయింది. వారిని వర్ధన్నపేట మాజీ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపల్లి రామచంద్ర రెడ్డి గారు, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు శీలం బిక్షపతి, గంట సత్యం,పెద్దమ్మ శ్రీనివాస్, జక్కు రమేష్, బుడుసు నరసింహ, వనం రెడ్డి, ఆర్మీ శ్రీను, ఉప్పుల సురేందర్, , మీసేవ కొండ సాంబయ్య, రవీందర్, కోయడ రాజు, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల్లో పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విజయభేరి..





నడి కూడ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో ఐదోతరగతి సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలలో నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు 9 మంది పరీక్ష రాయగా అందులో ఏడుగురు సెలెక్ట్ అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ విజయానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. గురుకులాలలో ప్రవేశం పొందిన చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉమా ,పద్మ ,కవిత, ఆదిలక్ష్మి, ప్రదీప్ ,రాజేష్, నిరోషా, సూరమ్మ మరియు పాఠశాల చైర్మన్ పబ్బ సరిత మరియు అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి తదితరులు విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పలువురు అభినందించారు.

## డిసివో ను కలిసిన పిఏసియస్ వైస్ చైర్మన్




శాయంపేట, ఏప్రిల్ 4,మేజర్ న్యూస్ సూర్య : హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బదిలీ పై మంచిర్యాల జిల్లా నుండి హనుమకొండ జిల్లాకు నూతన డీసీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొక్క సంజీవరెడ్డి ను మర్యాదపూర్వకంగా శాయంపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి శుక్రవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసిఓ సంజీవరెడ్డిని శాయంపేట మండలంలోని పిఎసిఎస్ సంఘానికి మీవంతు సహాయ సహకారాలు అందించి సంఘం బలోపేతానికి తోడ్పడాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ఐటి శాఖ మంత్రిని కలిసిన యూత్ అధ్యక్షులు నాగరాజు



శాయంపేట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ సూర్య : పరకాల లోని లలిత కన్వెన్షన్ హాల్ లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హన్మకొండ శాసనసభ్యులు శుక్రవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొనగా శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాదు నాగరాజు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

# కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు..

### ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి..

### మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్..



కేసముద్రం, ఏప్రిల్ 4:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా, ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కల్యాణ తలంబ్రాలను టిజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని, వాటిని పొందవచ్చని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ తెలిపారు. శుక్రవారం కేసముద్రం స్టేషన్ లో స్వామివారి కళ్యాణానికి సంబంధించి న కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాటోత్ సుజాత హరీష్ నాయక్ మాట్లాడుతూ..కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి (ఫోన్ పే ద్వారా సైతం) బుక్ చేసుకోవాలని తెలిపారు.మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల కరుణా కటాక్షాలు పొందాలని ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ సుజాత హరీష్ నాయక్ తో పాటు ఓలం వీరభద్ర రావు, భూక్య నరేష్, ఎం. వెంకటేశ్వర్లు,ఆంగోత్ శివలాల్, ధారావత్ అర్జున్, జన్ను శ్రీనివాస్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు తదితరులు పాల్గొన్నారు.పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు సెల్ నెం: 9154298768, కార్గో ఆఫీస్ కేసముద్రం సెల్ నెంబర్: 91214 44477 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం





### - ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం.....
### - గ్రామాల్లో పలు పనులకు రూ.150కోట్లు
### - సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం
### - డోర్నకల్ అభివృద్ధికి బాటలు
### - స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలపర్చాలి
### - ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్

మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పాలనలోకి వచ్చాకే నిజమైన పేదలకు సంక్షేమాలు సక్రమంగా అందుతున్నాయని,గత పదేళ్లలో నాయకులు పేద ప్రజలను మాయమాటలు చెప్పి మోసగించారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. తాను ఎన్నికైన ఏడాదిలోనే డోర్నకల్ నియోజకవర్గంలోని గ్రామాలకు సుమారు రూ.150కోట్ల అభివృద్ధి పనులు తీసుకొచ్చానని అన్నారు.శుక్రవారం ఆయన మరిపెడ మున్సిపాలిటీలోని 11వ వార్డులో డీలర్ రవికాంత్ షాపులో,తాళ్ల ఊకల్ కొంపెల్లి వెంకట్ రెడ్డి డీలర్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పార్టీలకి అతీతంగా బడా నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు చెందాయని,బడుగు బలహీన వర్గాలకి సంక్షేమ పథకం అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.పదేళ్లు పాలించిన నాటి ప్రభుత్వం కేవలం 2250 ఇల్లు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లో ఇచ్చారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఏడాదిలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు.ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందించడానికి ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని, అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా నేడు నాలుగో హామీలు అమలు చేశామన్నారు.గతంలో ప్రచార ఆర్భాటాల పేరుతో శంకుస్థాపనలు చేసిన నాయకుడు కనీసం ఫైనాన్స్ క్లీయరెన్స్ కూడా తేలేదని, దీంతో అవి పూర్తిగా రద్దు కాగా మళ్లీ తాను ఎన్నికైయ్యాక వాటన్నిటికి తిరిగి ఫైనాన్స్ క్లీయరెన్స్ తీసుకురావటం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీరతామన్నారు.ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులతో ఎల్లప్పుడు వారి శ్రేయస్సు కోరుతూ ముందుకు సాగుతానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు పాటు పడుడున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బలపర్చాలని,తద్వార మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీవాలు చేసుకోవాలని,ఎన్నికల కోసం ఖర్చు పెట్టె ప్రతి పైసాను ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు కేటాయించాలని సూచించారు.రానున్న కాలంలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమాలు అందిస్తుందోన్నారు. సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ఒక చారిత్రక ఘట్టం అన్నారు.మరిపెడ మున్సిపాలిటీలో ఓ లబ్ధిదారుడికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.2.50లక్షల చెక్కున్న అందించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మండల నాయకులు మెంచు అశోక్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,బోర గంగయ్య,కొండం దశరథ, గంధసిరి భిక్షపతి,గండి వీరభద్రం,అలువాల ఉపేందర్,మచ్చ మురళి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నందారపు నగేష్,బానోతు నరేష్,జాటోతు సురేష్, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మినారయణ, అఫ్సర్,గంధసిరి కృష్ణమూర్తి, భిక్షం,గుండగాని వెంకన్న, సోమన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సెట్ లో మెరిసిన చర్లపల్లి పాఠశాల ఆణిముత్యాలు.




నడి కూడ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 23 వ తారీఖున జరిగిన టీజీ గురుకుల సెట్ లో హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా అందులో నుండి శుక్రవారం వెల్లడించిన ప్రవేశ ఫలితాల వెల్లడిలో 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. అర్హత సాధించిన కందికట్ల హర్షిత్,కట్ల హిమాన్షు రెడ్డి,మామిడాల విశ్వతేజ రెడ్డి,మోస్కే గగన్ వాల్మీకి,దుబ్బాకుల వశిష్ట భార్గవ,తాళ్లపల్లి శ్రీనిధి,పోతరాజు మోక్ష శ్రీ,బొల్లారం ప్రణవి,శీలం అక్షిత,మంద దీక్షిత,తాళ్లపల్లి శరణ్య విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టిన టాటా ఏస్ వాహనం...

## రేషన్ డీలర్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు..

## ఆసుపత్రికి తరలింపు..



కేసముద్రం, ఏప్రిల్ 4: అతివేగంగా వచ్చిన టాటా ఏస్ వాహనం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టిన సంఘటనలో కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు డీలర్ మహమ్మద్ అలీ కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం స్టేషన్ రేషన్ డీలర్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అలీ అమీనాపురంలో రేషన్ బియ్యం ఇచ్చేందుకు శుక్రవారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా టాటా ఏస్ వాహనం అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టింది. ఈ సంఘటనలో మహమ్మద్ అలీ కి ప్రక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. టాటా ఏస్ వాహనాన్ని అతివేగంగా నడిపి,తమ తండ్రి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన టాటా ఏస్ వాహన డ్రైవర్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు బాధిత రేషన్ డీలర్ మహమ్మద్ అలీ కుమారులు తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి కనబడితే ఆచూకీ తెలపండి



పాలకుర్తి ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన యాటల శ్రీకాంత్ (27) తండ్రి పేరు సోమయ్య మతిస్థిమితం కోల్పోయి సముద్రాల గ్రామంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉండుకుంటూ స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, జనగామ ఏరియాలలో తరుచూ రోడ్డు పక్కన కాలినడకన నడుచుకుంటూ తిరుగుతూ ప్రతి రోజు ఇంటికి చేరుకునేవాడు. అయితే తేదీ: 28-03-2025 రోజున ఇంటి నుండి ఉదయం బయటికి వెళ్లి తిరిగి రావడం లేదని సముద్రాల గ్రామానికి చెందిన అతడి అమ్మమ్మ గుండె సోమెల్లమ్మ, మేనమామ గుండె కుమార్ బందువులను తెలిసిన వారందరిని అడితే ఆచూకీ దొరకలేదన్నారు. అతడు ఎత్తు 5.5 ఇంచులు, ఎరుపు రంగు, గుండ్రటి మొఖం, గోధుమ రంగు టీ-షర్ట్ నీలిరంగు ప్యాంట్ వేసుకొని వెళ్ళాడు. మా శ్రీకాంత్ ఎవరికైనా కనిపిస్తే దయచేసి ఈ ఫోన్ నెంబర్ లకు 9704051843, 8897221264 ఆచూకీ తెలుపగలరని కోరుతున్నాము.

# రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం





**- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి**

**- పలు గ్రామాల్లో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం**

మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్(సూర్య):భారతీయులు అత్యంత పవిత్రమైనదిగా, ప్రపంచంలోనే గొప్పదిగా భావించే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ అన్నారు.ఏఐసిసి పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మరిపెడ మండలంలోని పాంబండతండా,వెంకంపాడ్, రేఖ్యాతండా,రూప్సింగ్ తండా,చింతలగడ్డతండా, రెడ్డితండా,బావోజిగూడెం, కొత్తూరు,చిల్లంచర్ల, రాంపూరం గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి సందేశాన్ని ప్రజలకు వివరించారు. ముందుగా మహాత్మాగాంధీ, బిఆర్.అంబేద్కర్,రాజ్యాంగం చిత్రపటాలను చేత బూని గ్రామాల్లో పర్యటించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలు,ప్రతిజ్ఞ నిర్వహించారు.శాంతి అహింసలను మూల సూత్రాలుగా బోధించిన మహాత్ముడి స్ఫూర్తిగా, అందరికి సమాన హక్కులు కల్పించిన బిఆర్.అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ కాపాడుకుందామన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,నాయకులు షేక్. అప్జల్,కొండం దశరథం,గండి వీరభద్రం,సోమన్న గౌడ్, దిగజర్ల పట్టాబీ,యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్,ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్, నాయకులు రెడ్డి,తొట్టి గౌతమ్,పాక శరత్,వల్లపు కొండయ్య,అల్వాల శ్రీనివాస్, బోడ రవి,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేయాలి





**-మిర్చి కి గిట్టుబాటు ధర కల్పించాలి**

**-బహుజన మేధావి డాక్టర్ వివేక్**

**-వ్యవసాయ మార్కెట్ ముందు రైతులతో కలిసి భారీ రాస్తారోకో**

**-మార్కెట్ చైర్మన్ హామీ తో రాస్తారోకో విరమణ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4,మేజర్ న్యూస్ (సూర్య):గత రాత్రి అకాల వర్ష కారణంగా మహబూబాబాద్ జిల్లాలో తడిసిన మిర్చి బస్తాలను తక్షణమే కొనుగోలు చేయాలని,వాటికి మద్దతు ధర కల్పించాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ మార్కెట్ ఎదురుగా ఉన్న నేషనల్ హైవే రోడ్డు మీద ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా ఉన్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం వున్న ఒక్కటే లేకున్న ఒక్కటే అని, రైతులను ఏడిపించిన ప్రభుత్వాలు ఎక్కడ ఏనాడు కూడా ప్రభుత్వాలు నిలువలేదని గుర్తు చేశారు. జోరు వర్షంలో రైతుల మిర్చి బస్తాలు తడిసి ముద్దయితున్న తరుణంలో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్న కూడా, వాళ్ల బాధలు చూడకుండా, మార్కెట్లో కనీస వసతులు కల్పించని అధికారులు సిగ్గుతో తల దించుకునేలా వ్యవహరించడం పై మండిపడ్డారు.తడిసిన మిర్చి బస్తాలు కొనగోలు చేయకపోతే రైతులకి ఉరి తాడు శరణ్యమని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చెందారు. గత రెండు రోజుల నుండి మిర్చి బస్తాలు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డాక్టర్ వివేక్ వీరుచుకుపడ్డారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే మిర్చి రైతులకు గిట్టుబాటు ధర 26వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు మార్కెట్ యార్డులో మిర్చి బస్తాలు తడవకుండా తాడిపత్రి తదితర సౌకర్యాలు కల్పించాలని మార్కెట్ చైర్మన్ ని డిమాండ్ చేశారు.మార్కెట్ చైర్మన్ సుధాకర్ వచ్చి మద్దతు ధర కల్పిస్తాం మిర్చి రైతులకు ప్రభుత్వం తప్పకుండా ఆదుకునే హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమణ చేశారు.శనివారం, ఆదివారం సెలవు ఉన్నా సరే మిర్చి రైతులకు కాంటలు చేసి ఇంటికి పంపించాలని వివేక్ డిమాండ్ చేశారు.మిర్చి కొనుగోలు చేసిన మార్కెట్ అధికారులు

మార్కెట్ అధికారులు గంటలో స్పందించకపోతే మా ఉద్యమం తీవ్రంగా ఉంటుంది అని డాక్టర్ వివేక్ హెచ్చరించడం తో మార్కెట్ అధికారులు స్పందించిగంటలో మిర్చి రైతులకు కాంటాలు వేసి తడిచిన మిర్చి ధాన్యాన్ని కొనుగోలు చేశారు.స్పందించిన అధికారులకు మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, మార్కెట్ కార్యదర్శి కి డాక్టర్ వివేక్ సన్మానం చేశారు.అదేవిధంగా డాక్టర్ వివేక్ ని మార్కెట్ కార్యదర్శి అతి చిన్న మార్కెట్ దీనిని పెద్దగా చేయాలని అనుకుంటున్నాం,మీ వంతుగా సహాయ సహకారాలు చేయాలని వివేక్ ను అడగారు. వెంటనే స్పందించిన డాక్టర్ వివేక్ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా సర్వే నంబర్ 107 లో1.34 గుంటల ప్రభుత్వం భూమి వుంది దానిని వ్యవసాయ మార్కెట్ గా వాడుకోండి అని బదులిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్. విష్ణు నాయక్, రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్,భూక్యా శ్రీకాంత్,గుగులోత్ సూర్య ప్రకాష్,జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, నాయకులు జవహర్ లాల్, మాలోతు రమేష్, శంకర్, చంద్రశేఖర్, వినయ్,రైతులు విజయ బాయి,రవి,శ్రీను రైతుల పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే తల్లిబిడ్డల ఆరోగ్యం పదిలం - అంగన్వాడీ టీచర్ భాషిపంగు ఉమారాణి



మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్(సూర్య):పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్వాడి టీచర్ బాషిపంగు ఉమారాణి అన్నారు.శుక్రవారం మరిపెడ మండలం నీలికుర్తి సెక్టార్ లోని రేఖ్యా తండా అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ ఆహ్వాన కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతోనే సాధ్యమన్నారు.పోషక విలువలతో కూడిన ఆహారాన్ని స్వీకరించడం వల్లనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.గర్భిణులు, బాలింతలు,చిన్నారులు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తగ్గుతుందని అన్నారు. గర్భిణీలు బాలింతలు పోషక విలువలు అధికంగా ఉండే పాలు,గుడ్లు,పప్పు దినుసులు,తాజా ఆకుకూరలు,పండ్లు, చిరుధాన్యాలు తదితర వాటిని ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ బి. కైక ఆయా గంసి,చిన్నారులు, గర్భిణీలు,బాలింతలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



పరకాల రూరల్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికి ఐదు కిలోల సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వం అందజేస్తూ పేదల ఇళ్లల్లో సంతోషాన్ని నింపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని మరిచి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వాన్ని అనగదొక్కాలని లక్ష్యంతో సొమ్ము ఒకడిది సోకు ఒకడిది లాగా తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నది అని ప్రచారాలు చేసుకుంటున్నారని పరకాల బిజెపి మాజీ మండల అధ్యక్షులు ముష్క దేవేందర్ అన్నారు. శుక్రవారం పరకాల మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం అందజేస్తున్నందుకుగాను భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ జర్నలిస్ట్ గౌస్ పాషా ను పరామర్శించిన డా. వివేక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి గౌస్ పాషా సతీమణి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా బహుజన మేధావి, డాక్టర్ వివేక్. శుక్రవారం గౌస్ పాషా ను పరామర్శించి, వారికి ధైర్యాన్ని చెప్పి 10 వేల రూపాయల చెక్ ను అందించారు.జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ లు, తమ సంస్థ వైపు నుండి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా జర్నలిస్టల ఇండ్ల విషయంలో వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్, వివేక్ అన్నారు. లేనిపక్షంలో ప్రజల విషయంలో మేము చేసే పోరాటంలో భాగంగా జర్నలిస్టుల విషయంలో కూడా పోరాటం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీనియర్ జర్నలిస్టు గౌస్ పాషా కు ధైర్యం చెబుతూ తాము తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పెనుగొండ రామారావు, సీనియర్ జర్నలిస్ట్ డివైగిరి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్, గాడి పెల్లి శేఖర్, జర్నలిస్టు మధు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూ విజయ యాత్ర






కాజీపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని మీడియా పాయింట్ లో హిందూ సేవా సమితి అధ్యక్షులు నాగపురి వెంకటేష్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ రామనవమిని పురస్కరించుకొని హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో మన ఓరుగల్లులో శ్రీరామనవమి (ఏప్రిల్ 6న) రోజున సాయంత్రం 4 గంటలకు హిందూ విజయ యాత్ర (బైక్ రైలీ ) నిర్వహించడం జరుగుతుందని, ఈ యాత్ర కాజీపేట లోని కడిపికొండ బ్రిడ్జి (బాపూజీ నగర్ చౌరస్తా) వద్ద ప్రారంభమై సుబేదారి హనుమకొండ చౌరస్తా మీదుగా పోచం మైదాన్ మీదుగా దుర్గేశ్వరాలయం వరకు పూర్తవుతుందని తెలిపారు. ఈ యాత్ర కు సంబంధించినటువంటి కరపత్రాలు వాల్ పోస్టర్స్ ను కాజిపేట లోని మీడియా పాయింట్ లో సాయి శర్మ అయ్యగారు చే వాల్ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాయి శర్మ అయ్యగారు మాట్లాడుతూ ఇట్లాంటి శోభయాత్రలు హిందువులలో చైతన్యం ఐక్యతను నింపడానికి ప్రయత్నిస్తాయని అన్నారు. శ్రీ రాముడి 12 ఫీట్ల విగ్రహతో భారీ శోభయాత్ర ఉంటుంది అని అన్నారు. వరంగల్ ట్రైసిటీస్ లోని రామభక్తులు, హిందూ భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు, హనుమాన్ భక్తులు, వేలాదిగ తరలి వచ్చి హిందూ విజయాత్రను విజయవంతం చేయవలసిందిగా నాగపురి వెంకటేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు నార్లగిరి రామలింగం, కాయిత రాజు కుమార్, రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, హిందూ సేవా సమితి సభ్యులు కార్యకర్తలు వెంకట్ రెడ్డి, గోగికర్ క్రాంతి, రానా యాదవ్, నవీన్, వసంత్, గడ్డం భరత్, నిఖిల్, రవి, నవీన్, సురేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జీఎస్సార్






## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు గట్లకానిపర్తి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

శాయంపేట, ఏప్రిల్ 4,మేజర్ న్యూస్, సూర్య :రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని గట్లకానిపర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ముందుగా గ్రామంలోని రైస్ మిల్లు నుండి అంబేద్కర్ కూడలి వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అక్కడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

**అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు**

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. గట్లకానిపర్తి గ్రామంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్సార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పదేళ్ల నుండి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లను ఇవ్వకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీంద్ర, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు చల్ల చక్రపాణి,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,చిందం రవి,వైనాల కుమారస్వామి,మండల యూత్ అధ్యక్షులు సాదు నాగరాజు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దామరవంచ గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ





గూడూరు/ ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గురుకుల పాఠశాలను ఆదివాసి కాంగ్రెస్ మానుకోట జిల్లా వైస్ ఛైర్మెన్ భూక్య పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలోనికి పోయి వంట చేస్తున్న పనితీరును కూరగాయలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు పాఠాలు మంచిగా చెప్తున్నారా లేదా అని సమయపాలన పాటిస్తున్నారా లేదా అని వాకబ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి పిల్లలు ఉన్నత స్థితిలోకి ఎదగాలని ఉద్దేశంతో వారికి కష్టమైనప్పటికీ చదివిస్తున్నారని వారి ఆశయాలను నిలబెట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పేరు నిలబెట్టే విధంగా విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు తమకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల మేలు కోసం సన్న బియ్యంతో పాటు మీల్స్ చార్జీలు పెంచి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనలు ఇబ్బంది పడుతున్నారని వారికి నాణ్యమైన భోజనం ఇచ్చే ఉద్దేశంతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్కూల్ పరిసరాలను పరిశీలించి యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ ని ఆమె అభినందించారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరు వినియోగించుకోవాలని కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ జాన్సీరెడ్డి ల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో నల్ల శ్రీరాములు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలనే గొప్ప ఆలోచన చేసి, గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ మండల నాయకులు ఓడపల్లి రవి రామచంద్రు నాయక్ దౌపాటి రవి నర్సయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు సంగి కుమార్ ఆవుల వీరయ్య తోటకూరి వెంకన్న లోడంగి అశోక్ యాదవ్ పఠ్రిపాటి అనిల్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ యువకులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



## కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది కడియం శ్రీహరే

## ఉప ఎన్నిక భయంతోనే ఆగమాగం అవుతున్న కడియం శ్రీహరి

## రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శ

ధర్మసాగర్ ఏప్రిల్4 (మేజర్ న్యూస్) ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను కాపాడడానికి ముఖ్యమంత్రిగా తన బాధ్యతలు ఉన్నాయని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రంగా విమర్శించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. దేశమంతా వ్యతిరేకిస్తున్న హెచ్సీయూ భూముల వ్యవహారంలో కడియం శ్రీహరి ఎందుకు మాట్లాడుతున్నాడో ఎవరికి అనుకూలము ఎవరికి ప్రతికూలమో అర్థం కాకుండా మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. భూముల అమ్మకానికి సహకరించాలి భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కోసం ఆ డబ్బును ఉపయోగిస్తామంటున్న కడియం శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి తానే అంటే తందాన అని శ్రీహరి అనటం శోచనీయం అని విమర్శించారు. వన్యప్రాణులు అటవీ ప్రాంతాన్ని వదిలి మైదాన ప్రాంతాల్లో కొచ్చి త్రాగునీరు, మేత కోసం తహతహలాడుతున్నాయని ఆయన విమర్శించారు. అడవిలో ఉన్న చెట్లను నరికి వేస్తే మూగజీవాలు జనావాస ప్రాంతాలకు చేరి కుక్కల బారిన పడి చనిపోతున్న ప్రభుత్వానికి సోయి లేకుండా భూములు అమ్ముతామనటం వారి అవివేకం అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని అమలు చేయడం దానికి కడియం శ్రీహరి హైరానా పడటం ప్రతి డీలర్ దగ్గర చేరి తానే బియ్యం ఇస్తున్నట్లుగా ఫోటోలకు ఫోజులు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టళ్లకు, పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకానికి ఎప్పటినుండో సన్న బియ్యం కేటాయించారన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించుకోవాలని ఆయన అన్నారు. కడియం శ్రీహరి తన ఉనికిని చాటుకుంటూ నియోజకవర్గంలో ప్రజల మెప్పు పొందడానికి దేవాదులపై విమర్శించడం శోచనీయమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన విషయాన్ని కడియం శ్రీహరి గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు. ప్రభుత్వం మారితే ప్రాజెక్టు తీరు తేన్నులు మారిపోతాయా అని రాజయ్య ప్రశ్నించారు. గతంలో కడియం శ్రీహరి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఏ ప్రభుత్వంలో ఉన్న తనకు ప్రాధాన్యత వచ్చి ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చేస్తారన్న విషయాన్ని ప్రజలకు గుర్తుందని రాజయ్య అన్నారు. తానేదో తన సొంత ఖర్చుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కడియం శ్రీహరి చెప్తున్నా ఎనిమిది వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు టిఆర్ఎస్ మంజూరు చేసినవే అని ఆయన గుర్తు చేశారు. కేటీఆర్ ప్రారంభించిన పనులకు నిధులు తీసుకొచ్చి కమిషన్ల కోసం కొత్త పనులుగా చూపెడుతున్నారని ఆయన విమర్శించారు. యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే విడిచి పెట్టాలని పబ్లిక్ డిమాండ్ పై ప్రభుత్వం ఏదైనా కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి సుప్రీంకోర్టు ద్వారా ఎమ్మెల్యేల పార్టీ మార్పు విషయం, అభయారాన్యాన్ని నరికివేయ రాదన్న విషయాన్ని సుప్రీంకోర్టు ద్వారా మొట్టికాయలు పడ్డాయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. దేవాదుల ప్రాజెక్టును కడియం శ్రీహరి ప్రజలకు అంకితం చేస్తానన్న విషయంలో అభాసు పాలవుతున్నారని ఆయన అన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేనిని ప్రాజెక్టు కోసం 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన గుర్తు చేశారు. మెగా కంపెనీకి ఇవ్వాల్సిన ఆరు కోట్ల రూపాయల విషయంలో కంపెనీవారు రోడ్డు ఎక్కడంతో ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి , డాక్టర్ రాజయ్యలు కలిసి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి మూడవ దశ ఆస్ట్రియా దేశానికి చెందిన మోటార్లను ప్రారంభించారన్న విషయం ప్రజలకు తెలుసు అన్నారు. ఈ విషయంలో హడావుడి సృష్టించిన కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజల చేత నవ్వుల పాలయ్యారని అన్నారు.

**25 సంవత్సరాల వేడుకలను విజయవంతం చేద్దాం**

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల వేడుకలను వరంగల్ జిల్లా లో నిర్వహించుకోవడానికి సమాయత్తమవుతున్నట్లు డాక్టర్ రాజయ్య తెలిపారు. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు మధ్యగా ఉండే ప్రాంతంలో 1500 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సభ ఏర్పాట్లకై వరంగల్ జిల్లాకు సంబంధించిన నాయకులు సమాయత్తం అవుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనవిజయంగా నిర్వహించనున్నారని తెలిపారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన పదివేల మంది కార్యకర్తలను సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి తరలించడానికి తగిన ప్రణాళికలు రూపొందించుకున్నట్లు రాజయ్య తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును ఐక్యరాజ్యసమితి ప్రశంసించిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకున్నారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ 15 నెలల పాలనకు రెండుసార్లు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయటం సోషనీయం అన్నారు. వన్యప్రాణుల కోసం తగిన రక్షణ కల్పించినట్లయితే రాష్ట్ర ముఖ్య సలహాదారు శాంతి కుమారిని జైల్లో పెట్టే పరిస్థితులు ప్రభుత్వం తీసుకువస్తుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని గొప్పలు చెప్పే కడియం శ్రీహరి రాష్ట్రంలోనీ ఎన్నుకోబడ్డ గ్రామాల్లో సైతం ఒక రూపాయి ఖర్చు చేయలేదు అన్న విషయాన్ని గుర్తు చేశారు. ధర్మసాగర్ మండలంలో అత్యంత చిన్న గ్రామంగా ఉన్న క్యాతంపల్లి గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి అన్ని నిధులు అదే గ్రామం పై కుమ్మరిస్తారని ప్రజలు చూస్తే నాయా పైసా ఇప్పటికి లబ్ధిదారులకు చెల్లించలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉప ఎన్నిక భయంతో కడియం శ్రీహరి ఆగమాగం అవుతూ భయపడుతున్నాడన్న విషయాన్ని కాంగ్రెస్ నేతలే అంటున్నారని అన్నారు. నియోజక వర్గంలో ఉప ఎన్నిక జరిగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులే నిన్ను ఓడించడానికి సిద్ధపడ్డారని రాజయ్య గుర్తు చేశారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రులను తీసుకువచ్చి పలు పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేద్దామని తహతహలాడుతున్న కడియం శ్రీహరికి ఉప ఎన్నిక భయం పట్టుకుందన్నారు. ఉప ఎన్నిక అంటూ వస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులే నిన్ను చిత్తుచిత్తుగా ఓడిస్తాయని రాజయ్య అన్నారు. నీ విషయం టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కార్యకర్తలు ఓటు వేసి తప్పు చేశామని పాశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంపై నీవు మాట్లాడటం ఆకాశంపై ఉమ్ము వేసినట్టుగానే ఉందని ఎద్దేవా చేశారు. ఏ పార్టీలో ఉన్న నీకు అదృష్టం కలిసి వచ్చి పదవులను అనుభవించావే తప్ప నీవు నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వం గానీ, కడియం శ్రీహరి గాని రూపాయి నిధులను నియోజకవర్గానికి కేటాయించలేకపోయారు అన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకున్నారన్నారు. నీవు పెడుతున్న ప్రెస్ మీట్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జోకే విధంగా ఉన్నాయని మీ పార్టీ వారే గుసగుసలాడుతున్నారన్న విషయాన్ని రాజయ్య అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కూడా డైరెక్టర్ ఆకుల కుమార్, బొడ్డు ప్రభుదాస్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మలికిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు సుమన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కురుసపల్లి రమేష్, మండల పార్టీ అధికార ప్రతినిధి బేరే హరీష్, సాయి పేట మాజీ సర్పంచ్ మామిడి రవి, మధు, సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్, ఉనికి చర్ల దేవేందర్, బొడ్డు రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కాడెద్దులు మృతి

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే కాడెద్దులు మృతి

### ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్



గూడూరు ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని పడమటి తండా గ్రామ శివారులో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తేజావత్ రామ్ చంద్ రైతుకు చెందిన కాడెద్దులు విద్యుత్ షాక్ తో కాడెద్దులు మృతి చెందాయి. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్ మాట్లాడుతూ గతంలో కరెంటు ప్రాబ్లం ఉందని కండవాసులు ఏ ఈ లైన్ మెన్ ల కు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతోనే ఇలా జరిగిందని వెంకట్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎర్త్ కో కరెంటు పాసై కాడెద్దులకు తగలడంతో మృతి చెందాయని వారు తెలిపారు సుమారు మృతి చెందిన కాడెద్దుల విలువ లక్ష రూపాయలు పైబడి ఉంటుందని రామచంద్రు అనే రైతును ప్రభుత్వ అధికారులు నష్టపరిహారం వెంటనే అందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరడం జరిగింది ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు అయోధ్య పురం శివారులోని ఉన్నటువంటి చుట్టుపక్క గ్రామాలు తండాలలో ఎలాంటి కరెంటు సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని అధికారులను కోరారు.

## క్షుద్ర పూజలు మూఢనమ్మకాలపై జన విజ్ఞాన వేదిక అవగాహన సదస్సు



పాలకుర్తి ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి దర్దేపల్లి గ్రామాల మధ్య ఉన్న వాగులో ఇటీవల క్షుద్ర పూజలు చేశారని వచ్చిన వార్త కథనాలపై పాలకుర్తి పోలీసు వారిచే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కల్నల్ బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ ప్రజల యొక్క భయాన్ని క్షుద్ర పూజలు చేసేవారు వాడుకుంటున్నారని, ప్రజలలో ఉన్న భయమే దీనికి కారణమని వారి యొక్క బలహీనతలను ఆసరాగా చేసుకుని ఇలాంటివి చేస్తారని నేడు స్పేస్ లోకి వెళ్తున్న మానవుడు ఇప్పుడు ఉన్నటువంటి టెక్నాలజీ ఉపయోగించుకోవాలని ఎలాంటి జబ్బులు వచ్చిన డాక్టర్లను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్.ఐ లు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే లక్ష్మారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు జనగామ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ ,కార్యదర్శి ఏ. ఉమ మరియు వరంగల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక సభ్యులు మేజీషియాన్ చంద్రయ్య, పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య,వీరమల్ల బాబయ్య, మద్రెడ్డి, కృష్ణ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు



నర్సంపేట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ (సూర్య):చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం 2019 సంవత్సరంలో దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామము నందు మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు దరఖాస్తు చేయగా(ఐ పి ఓ) ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా జిఐ సర్టిఫికెట్ ను జారీచేశారు. ఈ సందర్భంగా చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా తోడ్పాటు అందించిన అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని సత్కరించిన తిమ్మంపేట చిల్లీ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారు దీనికి అంతర్జాతీయ గుర్తింపు రావడం తో మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో అధిక ధర లభించే అవకాశం ఉంటుంది అని అన్నారు. గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు మరియు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి మరియు బెంగళూరు నుంచి సైంటిస్ట్ లను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగింది అని అన్నారు. 2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓలను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాటకు తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా వరంగల్ నర్సంపేట చపాటక మిర్చి నిలిచింది. ప్రత్యేకదృష్టి పెట్టి చపట మిర్చికి రావడం ఇది మిర్చి రైతులకు దక్కిన గౌరవం అని అన్నారు. ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చింది, చాలా సంతోషంగా, ఆనందంగా ఉంది అన్నారు. ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది ఇవాళ వరంగల్ చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉంది .ఆ కొంచ్చి కుడా నేను వెళ్ళడం జరిగింది అని గుర్తు చేశారు అలాగే స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హర్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హర్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు, హక్కులు, అనుభవాలు, శాస్త్రవేత్తల సలహాలు , సూచనలు అన్నీ అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం సంబంధించి ఈ యొక్క మిర్చి అసోసియేషన్ ను స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను సద్వినియోగం పంచుకోవడానికి కృషి చేస్తాం. ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, చాలా మంది సహకరించారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను రైతులకు శుభాకాంక్షలు తెలియజేసారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కలిపిస్తాం

### వరంగల్ రూరల్ జిల్లా ఇన్చార్జి యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్.



నర్సంపేట,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట నియోజకవర్గం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎక్జిక్యూటివ్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెద్దల్లి తేజస్వి ప్రకాష్. ఈ సందర్భంగా తేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు మరియు కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామని అన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహించాలని, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని దిశనిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం ద్వారా పాదయాత్రలు చేస్తూ పార్టీ పట్టిస్తారని కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ తూర్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ సలీమ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెకరెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అమ్మ రోహిత్, గోర్కంటి నవీన్, పోడేటి వినోద్ కుమార్, వనపర్తి శోభన్, మంద విజయ్, మంద చింట్టు, దేశి సాయి పటేల్, మామిడాల సాయితేజ, పైండ్ల పవన్, బొల్లం హరీష్, భూక్య తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర శ్రీ వేదభారతి పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద మృతి



శాయంపేట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రానికి చెందిన బండారి మణికంఠ గత రెండు సంవత్సరాలుగా బాసర మండలంలోని శ్రీ వేద భారతి పాఠశాలలో విద్యాబోధన సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం శ్రీ వేదభారతి పాఠశాల నుండి మణికంఠ తండ్రి బండారి రాజేందర్ కు మీ కుమారుడు కరెంట్ షాక్ తో చనిపోయాడని ఫోను ద్వారా తెలియజేశారు. దీంతో ఒక్కసారిగా షాక్ కు గురైన రాజేందర్ తన కొడుక్కి కరెంట్ షాక్ కొట్టడమేంటని, తన కొడుకుని ఎవరో కావాలని హత్య చేసి కరెంట్ షాక్ గా చిత్రీకరిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. తన కొడుకు మరణాన్ని అధికారులు నిజా నిజాలను కనుక్కొని దోషులను శిక్షించాలని కోరారు.

## గుగులోత్ విక్రమ్ పార్థివదేహానికి నివాళులు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్



దేవరుప్పుల ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ఉమ్మడి ధర్మాపురం నూతన గ్రామపంచాయితీ సీత్యతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోత్ విక్రమ్ గత కొన్ని రోజులుగా అనరోగ్యంతో బాధపడుతు గురువారం రాత్రి మరణించగా విక్రమ్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మండల పార్టీ నాయకులు గండిపెల్లి యాకయ్య ఆలకుంట్ల యాదగిరి నీలారపు పెద్దవెంకన్న చింత రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య రవి,య స్థానిక నాయకులు భూక్యా నిమ్మ నాయక్ జాజ్యనాయక్ యాకు భాస్కర్ ఆనంద్ జోగ్య నాయక్ పాండు చిత్తలూరి నాగరాజు సురేష్ తదితరులు.

# పాలకుర్తిలో బలగం సినిమా దర్శకుడు వేణు ఎల్దండి సందడి



పాలకుర్తి ఏప్రిల్ 04మేజర్ న్యూస్ (సూర్య)తెలుగు చిత్రపరిశ్రమను ఉర్రూతలూగించిన బలగం సినిమా దర్శకుడు జబర్దస్త్ ఫేం వేణు ఎల్దండి ప్రస్తుతం నిర్మించబోయే నితిన్ హీరోగా, సాయిపల్లవి హీరోయిన్ గా నిర్మించబోయే ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ కోసం పాలకుర్తి పరిసర గ్రామాలను పరిశీలించారు. సినిమాల పట్ల ఆకర్షణ ఉన్న,అనుభవం ఉన్న యువతి, యువకులకు అవకాశం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాసేపు పాలకుర్తి చౌరస్తాలో ప్రజలతో ముచ్చటించారు. ఆయనతో పాటు రచయిత తిరుపతి (వకీల్ సాబ్) సినిమా బృందం, ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్, చారగొండ్ల శివ, కామరాపు సునిల్, జంపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి - డా. షేక్ ఖాదర్



మరిపెడ,ఏప్రిల్ 04,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఈవైకాస్ పథకాన్ని ప్రారంభించింది.దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈ బీసీ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన వారికి ఆర్థిక స్వలాభం కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని వారి జీవన స్థితిగతులు మెరుగు పడటంతో పాటుగా ఆర్థికంగా వారికున్న ఇబ్బందులు నుంచి బయటపడి కష్టాలు లేని జీవనం సాగించడానికి దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా అన్ని విధాలుగా చితికిపోయిన బ్రతుకుల నుంచి బయటపడి కాలంతోపాటు అభివృద్ధి చెందడానికి ఈ పథకం చేయూత అందిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటిసారిగా అన్ని రకాల కార్పొరేషన్ ద్వారా రుణాలు ఈ పథకం ద్వారా వివిధ రకాల స్వయం ఉపాధి యూనిట్స్ వ్యవసాయ ఆధారిత యూనిట్లు వంటి వాటికి సబ్సిడీతో కూడిన రుణాలు సంబంధిత కార్పొరేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఒక కుటుంబానికి ఐదు సంవత్సరాల ఒకరికి స్వయం ఉపాధి పథకానికి పరిమితం చేయబడుతుంది. మొదటిసారి ఈ ఎస్ ఎస్ పొందే అభ్యర్థులు మహిళా అభ్యర్థులు 25% ఒంటరి మరియు ఇదంతు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5% ఉంటుందన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు నమోదు దరఖాస్తు చేసుకోవాలన్నారు

# బాలవికాస ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణి



## -ఆనందం వ్యక్తం చేసిన దివ్యాంగులు

దంతాలపల్లి,ఏప్రిల్04 (సూర్య న్యూస్) బాలవికాస కేంద్రం లో అమెజాన్ వారి సహాయంతో దివ్యాంగులకు కొమ్ము మాధవి ఉత్తంప్రశాంతి అనంతుల ఉమ బిందు లకు వీల్ చైర్స్ అందజేయడం అయినది లబ్ధిదారులు దివ్యాంగుల పిల్లలతో ఎంతో బాధపడుతున్నామని పనికి కూడా పోలేకపోతున్నామని ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే భుజాలపైన ఎత్తుకొని తీసుకెళ్లాల్సి వస్తుందని మాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్ర మానికి బాలవికాస కోఆర్డినేటర్ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ బాలవికాస చేసే పలు కార్యక్రమాలలో వికాస అనాధ పిల్లలు అనాధ వృద్ధులు కాకుండా దివ్యాంగులకు కూడా సహాయం చేయడం జరుగుతుందని ఈరోజున వీరికి దివ్యాంగులకు అమెజాన్ కంపెనీ వారి సహాయంతో పది మందికి వీల్ చైర్స్ అందజేయడం జరిగింది దంతాలపల్లి సెంటర్లో ముగ్గురువిగాను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు తెలిపారు వారికి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో లీడర్లు పద్మ స్వరూప వెంకటమ్మ సంధ్యారాణి కళ్యాణి మండల సెంటర్ మేనేజర్ కందునూరు సుకన్య మార్గం శోభారాణి చిలకమ్రి యాక లక్ష్మి గుగ్గిళ్ళ స్వర్ణలత గుగ్గిళ్ళ స్వరూప రాణి లీడర్లు సభ్యులు పాల్గొన్నారు

# పద్మశ్రీ గడ్డం సమయ్యను సన్మానించిన బలగం సినిమా దర్శకుడు వేణు ఎల్దండి



**చిందు యక్షగాన కళారూపానికి జీవం పోసిన పద్మశ్రీ గడ్డం సమ్మయ్య**

**ఎల్లమ్మ సినిమాలో గడ్డం సమ్మయ్య బృందానికి అవకాశం**

**- బలగం సినిమా దర్శకుడు వేణు ఎల్దండి**

దేవరుప్పుల ఏప్రిల్ 04 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను శుక్రవారం తన నివాసంలో తెలుగు చిత్ర పరిశ్రమను ఉర్రూతలూగించి సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బలగం సినిమా దర్శకుడు జబర్దస్త్ ఫేమ్ ఎల్దండి వేణు బృందం పద్మశ్రీ గడ్డం సమయ్యను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ అంతరించిపోతున్న చిందు యక్షగాన కళారూపానికి జీవం పోస్తున్న కళాకారుడికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు అందించడం గొప్ప విషయమని నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి కళారూపాలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కళలను, కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడుకోవాలని కోరారు. నితిన్ హీరో సాయిపల్లవి హీరోయిన్ గా వేణు ప్రస్తుతం నిర్మించబోయే ఎల్లమ్మ సినిమా లొకేషన్ కోసం పాలకుర్తి నియోజకవర్గం పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే పద్మశ్రీ గడ్డం సమ్మయ్య వారి బృందం చిందు యక్షగాన కళాకారులతో నాటకాలు వేయించి ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. సినిమాల పట్ల ఆకర్షణ అనుభవం ఉన్న యువతీ యువకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రచయిత తిరుపతి వకీల్ సాబ్ సినిమా బృందం ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ గడ్డం సోమరాజు తదితరులు ఉన్నారు.